నల్లబ్యాడ్జీలతో నిరసన

ప్రజాశక్తి-నెల్లూరు : ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల ఐక్య కార్యాచరణసమితి ఏపీ జెఏసి నగర శాఖ జెఏసీ చైర్మన్ చైర్మన్ కన్వీనర్ చిలకా రామకృష్ణా రెడ్డి, డేగల మార్కండేయులు అద్వర్యంలో నగరంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు అన్ని పాఠశాలలో ఉద్యోగ ఉపాధ్యాయులు శుక్రవారం నల్ల బ్యాడ్జీలు ధరించి ప్రభుత్వానికి నిరసన తెలిపారు. ఉద్యోగులు వారి వారి విధులకు హాజరై మధ్యాహ్న బోజన విరామ సమయంలో సమస్యలపై మాట్లాడారు. నగరంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో లంచ్ హవర్ డీమోనిస్ట్రేషన్ నిర్వహించారు.కార్యక్రమంలో మన్నేపల్లి పెంచల రావు, నాయుడు వెంకటస్వామి, ఆంజనేయ వర్మ, బండారుపల్లి వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ కార్యదర్శి గాదిరాజు రామకృష్ణ, ఉపాధ్యక్షులు కృష్ణ కుమార్, నల్లగొండ్ల మధు, పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న దృశ్యం

మోడీ విధానాలపై గ్రామీణ బంద్

..జిల్లా వ్యాపితంగా కార్మికులు, కర్షకుల నిరసనలు
..నెల్లూరులో భారీ ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు, కర్షకులు, నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు

కేంద్రంలో అధికారంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై జిల్లా వ్యాపిత ంగా కార్మికులు, కర్షకులు నిరసన వ్యక్తం చేశారు. దేశవ్యాపిత గ్రామీణ భారత్ బంద్‌లో భాగంగా శుక్రవారం జిల్లా వ్యాపితంగా బంద్ పాటించారు. నెల్లూరు నగరంతోపాటు కావలి, ఉదయగిరి, కోవూరు, ఇందుకూరు పేట, ముత్తుకూరు, టిపిగూడూరు, ఆత్మకూరులతోపాటు అన్ని ప్రాంతాల్లో నిరసన ర్యాలీలు జరిగాయి. కేంద్ర ప్రభుత్వ సంస్థలు మూతపడ్డాయి. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని కార్మిక సంఘాలు, రవాణా రంగం కార్మికులు సంయుక్తంగా ఆర్‌టిసి బస్టాండ్ నుంచి నగరంలోని గాంధీబొమ్మ సెంటర్ ప్రాంతంలోని స్వతంత్ర పార్కు వరకు భారీ స్థాయిలో భారీ ప్రదర్శన నిర్వహించారు.అనంతరం స్వతంత్ర పార్కు నుంచి నగర, రూరల్ నియోజకవర్గాలకు చెందిన కార్మిక, రవాణా, వ్యవసాయ, రైతాంగ, భవన నిర్మాణ రంగాలకు చెందిన కార్మికులతో భారీ ప్రదర్శనగా విఆర్‌సి సెంటర్‌కు చేరుకున్నారు.అనంతరం బిఎస్‌ఎన్‌ఎల్ జిల్లా కార్యాలయం ఎదుట బహి రంగ సభను నిర్వహించారు.ఈ బహిరంగ సభకు రైతు సంఘం నాయకులు పులిగండ్ల శ్రీరాములు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎంఎల్‌సి విటపు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ మహత్తర పోరాటంలో పాల్గొంటున్న కార్మిక, కర్షక, వ్యవసాయ, రైతాంగ, రవాణా రంగ కార్మికులను అభినందించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్యలు మాట్లా డుతూ కేంద్ర ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల స్వామినాథన్‌కు భారత రత్న అవార్డు ఇచ్చినంత మాత్రాన సరిపోదని, రైతాంగాన్ని ఆదుకునేందుకు స్వామి నాథన్ కమిటీ సిఫార్సులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మాటలు తాము చెప్పడం లేదని స్వయాన స్వామినాథన్ కుమార్తె ప్రకటించిన విషయం గుర్తు చేశారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, 2022 విద్యుత్ చట్ట సవర ణను రద్దుచేయడ ంతోపాటు ఇళ్లకు, వ్యవసాయ పంపుసెట్లకు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేసే ప్రక్రియను వెంటనే నిలివి వేయాలని డిమాండ్ చేశారు. భూ హక్కు చట్టం 27/23ని వెంటనే రద్దు చేయాలని, పేదలు సాగు చేసుకుం టున్న అన్ని రకాల భూములకు ప్రభుత్వం తక్షణమే పట్టాలు పంపిణీ చేయాల న్నారు..విశాఖ ఉక్కు, ఏపీ జెన్కో, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీ కరణను వెంటనే నిలిపి వేయా లన్నారు. కౌలు రైతులందరికీ రుణ సౌకర్యం, భీమా సౌకర్యం కల్పించడంతోపాటు రైతులకు, కౌలు రైతులకు రుణమాఫీ చేయాలి కోరారు.కేంద్ర ప్రభుత్వం చట్ట సభల్లో ప్రవేశపెట్టి అమలు చేయాలని ప్రయత్నం చేస్తున్న రవాణా రంగానికి సంబంధించిన చట్టాన్ని వెంటనే నిలిపివేయాలని ఈ చట్టం అమలు కావడం వల్ల రవాణా రంగంలో పనిచేస్తున్న కార్మికుల మెడకు ఉరితాడుగా మారిపో తుంద న్నారు.(సెక్షన్ 106-(1), (2) చట్టాలు) కష్ణపట్నం పోర్ట్ కంటైనర్ టెర్మి నల్ తొలగింపు చర్యలను వెంటనే నిలిపివే యాలన్నారు. కార్యక్ర మంలో సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు టి.వి.వి ప్రసాద్, కె.అజయ్‌కుమార్, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్ కిషోర్, ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు రాంబాబు, ఐఎన్ టియుసి నాయకులు వి.చంద్ర శేఖర్‌రెడ్డి, వ్య.కాస జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమరాజు, షాన్‌వాజ్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, ఆర్‌టిసి ఎస్‌డబ్ల్యూఎఫ్ నాయకులు కట్టా సుబ్రహ్మణ్యం, పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్



వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ హరినారాయణన్

జగనన్న ఇళ్ల నిర్మాణాల రిజిస్ట్రేషన్లపై దృష్టి

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లాలో జగనన్న ఇళ్ల నిర్మాణాల రిజిస్ట్రేషన్లపై ప్రత్యేక దృష్టి సారించి వేగం పెంచాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి సంబంధిత కార్యదర్శులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో అమరావతి నుంచి వర్చువల్‌గా సమావేశమై చుక్కల భూములు, అసైన్మెంట్ భూముల పంపిణీ, రీసర్వే, జగనన్న ఇళ్ల రిజిస్ట్రేషన్లు, కరువు మండలాల్లో చేపట్టాల్సిన చర్యలు, ఉపాధి హామీ పనులు, జగనన్న ఆరోగ్య సురక్ష తదితర అంశాల పురోగతి, చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించి పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు కలెక్టరేట్ నుంచి కలెక్టర్ హరి నారాయణన్, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు.ఈ సంధర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ జిల్లాలో చుక్కల భూములు, అసైన్మెంట్ భూముల పంపిణీపై ప్రత్యేక దష్టి సారించి త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పంచాయతీ అధికారి, డ్వామా పీడీ వెంకట్రావు, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఎడి హనుమాన్ ప్రసాద్, డిఎంహెచ్‌ఒ పెంచలయ్య, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ చంద్రశేఖర్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్‌ఇ రంగవర ప్రసాద్, జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు పాల్గొన్నారు.

జిల్లాలో బర్డ్ ఫ్లూ కలకలం..!

..పొదలకూరు, కోవూరులలో కోళ్లమృతి
..మూడు నెలలు అమ్మకాలు నిలిపివేత
..అధికారులు అప్రమత్తం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

బర్డ్ ఫ్లూ కలకలం రేపింది. జిల్లాలోని పొదలకూరు, కోవూరు మండలాల పరిధిలో కోళ్ల మృతి చెందాయి. కలెక్టర్ హరినారాయణన్ అధికారులను అప్రమత్తం చేశారు. అధికారులు ఆ ప్రాంతానికి వెళ్లి పరిశీలించారు. వ్యాధి వ్యాప్తి చెందకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎం.హరి నారాయణన్ అధికారులను ఆదేశించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం బర్డ్ ఫ్లూ వ్యాధి ప్రబలకుండా అధికారులందరూ సమన్వయంతో పని చేయాలన్నారు. జిల్లాలోని పొదలకూరు మండలం, చాటగుట్ల, కోవూరు మండలం, గుమ్మళ్ళదిబ్బ గ్రామాలలో ఇటీవల ఎవిఎఎన్ ఇన్ఫ్లుఎంజా వ్యాధితో కోళ్లు పెద్ద ఎత్తున చనిపోవడంతో పశుసంవర్ధక శాఖ అధికారులు భోపాల్ లోని టెస్టింగ్ కేంద్రానికి శాంపిల్స్ పంపారు. అక్కడ పరీక్షల అనంతరం నివేదిక అందింది. ఎవిఎఎన్ ఇన్ఫ్లో ఎంజా నిర్ధారణ కావడంతో, వ్యాధి ప్రబలకుండా అదుపు చేయడానికి అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. కోళ్లు మతిచెందిన ప్రాంతానికి పది కిలోమీటర్ల పరిధిలో 3 రోజులపాటు చికెన్ షాపులు మూసివేయాలని ఆదేశించారు. ఒక కిలోమీటర్ పరిధిలో మూడు నెలల వరకు షాపులు తెరవకూడదని ఆదేశించారు. వ్యాధి సోకిన ప్రాంతం నుంచి 15 రోజుల వరకు కోళ్ల బయటకు వెళ్లకూడదని, వేరే ప్రాంతం నుంచి కోళ్లను తీసుకురాకూడదని అధికారులు విజ్ఞప్తి చేశారు. చనిపోయిన కోళ్లను భూమిలో పాతి పెట్టారు. కోళ్ల ఫారాలు,, కోళ్ల వద్ద పనిచేసే కూలీలు జాగ్రత్తగా ఉండాలని కోరారు. శుక్రవారం జిల్లా పంచాయతీ అధికారి ,జిల్లా పరిషత్ సిఇఒ ఆ రెండు గ్రామాలలో ఎంపీడీఓ, పిఒపిఆర్‌డి, వెటర్నరీ డాక్టర్, రెవెన్యూ ఇతర శాఖల అధికారులతో కలసి గ్రామసభలు నిర్వహి ంచి ప్రజలలో, కోళ్ల పెంపకం దారులలో,చికెన్ షాప్ యజ మానులకు అవగాహన కల్పించారు. ఆయా గ్రామాల పరిధిలో శానిటైజేషన్ చేయించారు.



పొదలకూరులో పరిశీలిస్తున్న అధికారులు

ప్రజాశక్తి-పొదలకూరు,

జిల్లాలో బర్డ్ ఫ్లూ వ్యాపించకుండా అధికారులు చర్యలు చేపట్టారు. శుక్రవారం మండలంలోని చాటగుట్ల గ్రామంలోని కోళ్ల ఫారం వద్ద జిల్లా పంచాయతీ అధికారి సుస్మితా రెడ్డి వెటర్నరీ డిప్యూటీ డైరెక్టర్ నాగమణి, ఏడీ అరుణ,డాక్టర్లు శిరీష, రాధిక,మురళీ కృష్ణా రెడ్డి, సి.ఐ రాంబాబు కలిసి కోళ్ల ఫారాల్లో శానిటైజేషన్ చేయించి,పాటించాల్సిన నియమాలను ప్రజలకు,పౌల్ట్రీ రైతులకు వివరించారు.ఈ సందర్భంగా డీపీఓ సుస్మిత రెడ్డి మాట్లాడుతూ నిబంధనల ప్రకారం కోళ్లు మరణించిన ప్రాంతానికి 10 కిలోమీటర్ల పరిధిలో మూడు రోజులపాటు చికెన్ షాపులను మూసివేయాలని, కిలోమీటరు పరిధిలో 3 నెలల వరకూ చికెన్ షాపులు తెరవకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.కార్యక్రమంలో స్థానిక వెటర్నరీ అధికారులు ,పోలీసులు,కోళ్ల ఫారాల యజమాన్యం పాల్గొన్నారు.

జంట హత్యల కేసులో నిందితుడి అరెస్టు

ప్రజాశక్తి-నెల్లూరు

కూరగాయల అంగడి వద్దకు వెళ్లిన చెముడుగుంట, పవన్ కాలనీల ప్రాంతానికి చెందిన మేకల జయలక్ష్మి (67), గంగవరపు రాజేశ్వరి (70)ఇద్దరు వృద్ధ మహిళలు ఈ నెల 12వ తేదీన హత్యకు గురికావడం జిల్లాలో కలకలం రేపింది.ఈ ఇద్దరు మహిళలను హత్యగావించిన కప్పిర గిరీష్‌ను వెంకటాచలం పోలీసులు అదుపులోకి తీసుకున్నారని ఎస్‌పి డాక్టర్ కె.తిరుమలేశ్వరరెడ్డి తెలిపారు. శుక్రవారం ఉమేష్‌చంద్రా కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. కూరగాయలు కొనుగోలు చేసేందుకు దుకాణం వెళ్లిన మేకల జయలక్ష్మి తిరిగి ఇంటికి రాలేదంటూ ఆమె కుమార్తె పరిడ అనీల వెంకటాచలం పోలీసు స్టేషన్‌లో ఈనెల 13వ తేదిన ఫిర్యాదు చేసిందన్నారు. ఇద్దరు మహిళలు అదృశ్యమైనట్లు సమాచారం రావడంతో దర్యాప్తు చేసేందుకు ప్రత్యేక బృందాలనుఏర్పాటు చేశామన్నారు. ఈ బృందాలు అడిషినల్ ఎస్‌పి సౌజన్య పర్యవేక్షణలో వెంకటాచలం సిఐ బి.అంకమ్మ రావు, సహచర బృందాలు దర్యాప్తు ముమ్మరం చేశాయన్నారు. ఈ క్రమంలో బుజుబుజనెల్లూరు సమీపంలోని హెచ్‌పి పెట్రోల్ బంకు ఎదురుగా ఉన్న సిసి కెమెరాలను పరిశీలించగా చెముడుగుంట ప్రాంతంలో రవి కూరగాయాల అంగడి పేరుతో వ్యాపారం చేస్తున్న కప్పిర గిరీష్‌పై అనుమానం వచ్చిందన్నారు. పోలీసులుఅదుపులోకి తీసుకొని విచారణ చేపట్టగా చెడు వ్యసనాల కారణంగా అప్పులు ఎక్కువ కావడం, చేసిన అప్పులు తీర్చాలని ఒత్తిడి అధికం కావడంతో బంగారు నగలు దరించి కూరగాయలు కొనుగోలు చేసేందుకు వచ్చిన ఇద్దరు మహిళలను హత్యచేసినట్లు అంగీకరించారన్నారు. ఇద్దర మహిళలతో నమ్మకంగా మాట్లాడుతూ కూరగాయల దుకాణం వెనుక ఉన్న ఇంటిలో తాజా కూరగాయలు ఉన్నాయని నమ్మబలికి ఒకరి తరువాత ఒకరిని తీసుకెళ్లాడన్నారు. ఒకరిపై రోకలి బండతో తలపై బలంగా కొట్టి హత్య చేశాడని, మరో మహిళను కత్తితో దాడి చేసి హత్య చేశాడన్నారు. హత్య చేసిన అనంతరం మేకల జయలక్ష్మి మెడలోని నాలుగున్నర సవర్ల బరువు ఉన్న బంగారు నానుతాడు, మూడున్నర గ్రాముల బరువు ఉన్న రెండు ఉంగరాలు, మూడు సవర్ల బరువు ఉన్న బంగారు గాజులు, రెండవ మహిళ గంగవరపు రాజేశ్వరి మెడలోని బంగారు ఆభరణాలు తీసుకొని పరిశీలించగా గిల్టీ నగలు అని గుర్తించి వాటిని అక్కడే వదిలేసి ఇద్దరి మహిళల మృతదేహాలను గోతాం సంచిలో కట్టి ఆటోలో వేసుకొని అంబాపురం అడవి ప్రాంతంలోకి తీసుకెళ్లి పెట్రోల్ పోసి దగ్ధం చేశాడన్నారు. ఈ కేసు దర్యాప్తులో ప్రతిభను కనబరిచిన పోలీసు సిబ్బందిని ఎస్‌పి అభినందించారు.

శ్రీశైల భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామివార్లకు స్వర్ణ రథం వేమిరెడ్డి బహూకరణ

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రాజ్యసభ సభ్యులు, సేవా భూషణులు, దాత శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, టిటిడి ఢిల్లీ స్థానిక సలహా మండలి చైర్‌పర్సన్ శ్రీమతి ప్రశాంతి రెడ్డి దంపతులు తమ దాతత్వాన్ని మరోసారి ఘనంగా చాటారు. శ్రీశైల భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి వారికి శుక్రవారం రథసప్తమి సందర్భంగా స్వర్ణ రథం కానుకగా అందించారు. స్వామివారి మహాకుంభాభిషేకం జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి సమక్షంలో స్వర్ణ రథ ప్రారంభోత్సవం వైభవంగా నిర్వహించారు. దీంతో శ్రీశైల మల్లన్నకు తొలిసారిగా స్వర్ణం రథం సమకూరినట్లైంది. ఈ సందర్భంగా శ్రీ వేమిరెడ్డి దంపతులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. స్వర్ణ రథం ప్రారంభోత్సవం అనంతరం శ్రీ భ్రమరాంభ సమేత మల్లికార్జున స్వామివారిని రథంపై ఉంచి పుర వీధుల్లో ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీరెడ్డివారి చక్రపాణిరెడ్డి, కార్యనిర్వహణాధికారి డి.పెద్దిరాజు, ధర్మకర్తల మండలి సభ్యులు, వేద పండితులు, అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



కాకాణికి ఓటమి భయం పట్టుకుంది..

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుందని.. దీంతో ఫేక్ ప్రచారాలతో రాజకీయం చేస్తున్నారని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. నగర పరిధి వేదాయపాలెంలోని ఆయన కార్యాలయంలో శుక్రవారం వెంకటాచలం మండలం, కసుమూరు పంచాయతీకి చెందిన 20 కుటుంబాలు వైసీపీ నుండి ఆయన సమక్షంలో టిడిపిలోకి చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాపాల రాయుడి పాపం పండే రోజులు దగ్గరపడ్డాయన్నారు.సంక్షేమ పథకాలు రానివ్వకుండా చేస్తాం, తప్పుడు కేసులు బనాయిస్తామని బెదిరించో, భయపెట్టో కాకాణిలా చేర్పించుకోవడం లేదన్నారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు వారంతట వారే వచ్చి స్వచ్ఛందంగా టీడీపీలో చేరుతున్నారన్నారు. సర్వేపల్లి టీడీపీలోకి వలసలు జోరుగా కొనసాగుతున్నాయన్నారు. ఎన్నికల నాటికి సర్వేపల్లిలో వైసీపీ పూర్తిగా ఖాళీ అవడం ఖాయమన్నారు. సర్వేపల్లి టీడీపీలో కి జోరుగా కొనసాగుతున్న చేరికలతో వైఎస్‌ఆర్‌సిపి కి దిక్కుతోచడం లేదన్నారు. నానాటికి తెలుగుదేశం పార్టీ మరింత బలమైన శక్తిగా తయారు కావడంతో తట్టుకోలేని కాకాణి చేరికల విషయంలో ఫేక్ ప్రచారాలు చేసుకుంటున్నారన్నారు.



కండువా కప్పుతున్న సోమిరెడ్డి

ఆగని విద్యుత్ వైర్ల చోరీ

ప్రజాశక్తి-గుడ్లూరు

మండలంలో ఏటి సాలు గ్రామాలైన పూరేటిపల్లి ధారకానిపాడు, చెంచు రెడ్డిపాలెం, బసిరెడ్డి పాలెం, రాళ్లపాడు, గొల్లపాలెం పొలాల్లో వ్యవసాయ మోటారు పంపు చెట్లకు బిగించిన విద్యుత్తు వైర్‌ని అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని దొంగలు తీసుకొని పోతున్నారని ఆయా గ్రామాల రైతులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. మండలంలోని ఏటి సాలు గ్రామాల్లో వ్యవసాయ మోటారు పంపు సెట్లు సాయంతో వరి, మిరప, పత్తి కూరగాయల సాగు తదితర పంటలు పండిస్తున్నారు. ఈ దశలో పెద్ద పావని గ్రామానికి చెందిన కొందరు కొందరు దొంగలు అర్ధరాత్రి సమయంలో ద్విచక్ర వాహనాలపై పంట పొలాల దగ్గరికి వచ్చి వ్యవసాయ మోటారు పంపుసెట్లు కి బిగించిన వైర్లని సత్కరించి తీసుకొని పోయి పాత వినుము దుకాణాలలో అమ్ముకుంటున్నట్లు పోలీసుల ఫిర్యాదు లో పేర్కొన్నారు. బసిరెడ్డి పాలెం చెంచురెడ్డి పాలెం గ్రామాలకు చెందిన రైతులు మల్లికార్జున రెడ్డి, నరసారెడ్డి, మరో 10 మంది రైతులు, మోటార్ పంపుసెట్లు విద్యుత్తు వైరు చోరీ పై ఫిర్యాదు చేశారు.

మాలకొండకు వేలం పాటల ద్వారా రూ.50,20,000 ఆదాయం

ప్రజాశక్తి-వలేటివారిపాలెం: మండలంలోని శ్రీ మాలాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో శుక్రవారం జరిగిన అంగళ్ల బహిరంగ వేలం ద్వారా రూ.50,20,000 ఆదాయం వచ్చినట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ కె.బి. శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని మాలకొండ కళ్యాణ మండపంలో కందుకూరు దేవాలయం గ్రూపు కార్య నిర్వహణ అధికారి ఎడ్లపల్లి బైరాగి చౌదరి పర్యవేక్షణలో శుక్రవారం దుకాణాలకు ఆలయ అధికారులు బహిరంగ వేలం పాటల నిర్వహించారు. వాయిదా పడిన పాటలను తిరిగి ఈనెల 29వ తేదీ నిర్వహించనున్నట్లు కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలియజేశారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-ఉలవపాడు: మండలంలోని కరేడు పివిఎస్ ఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన 8 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పొన్నూరు శ్రీనివాసులు తెలిపారు. నెల్లూరు జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సబ్ జూనియర్ జిల్లా జట్టు ఎంపికలో ప్రతిభ కనబరిచి నెల్లూరు జిల్లా కబడ్డీ జట్టుకు ఎంపికైనట్లు తెలిపారు. ఈనెల 21 నుంచి 23వ తేదీ వరకు సత్తెనపల్లిలో జరుగు రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ టోర్నమెంట్లో పాల్గొంటారని పేర్కొన్నారు.

మే31లోగా ఆడిట్ పూర్తి చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు :విద్యుత్ భవన్లో ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ డైరెక్టర్ వి.ఎన్.బాబు జిల్లాలోని విద్యుత్ రెవెన్యూ కార్యాలయాల అసిస్టెంట్ అకౌంట్ ఆఫీసర్స్ ఉప విద్యుత్ రెవెన్యూ కార్యాలయాల జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సమావేశం ముఖ్యోద్దేశం 2023- 24 ఆర్థిక సంవత్సరంకు సంబంధించిన అకౌంట్స్ ను మే 31 తేదీ లోపల ఆడిట్ చేసి పూర్తి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజినీర్ వి.విజయన్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ మురళి, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ టెక్నికల్ శేషాద్రి బాల చంద్ర, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ టౌన్ ఏ.సోమశేఖర్ రెడ్డి, అకౌంట్ ఆఫీసర్ విజిత, జిల్లాలోని అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్స్, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

ప్రపంచ స్థాయిలో పోటీ పడాలి

ప్రజాశక్తి-నెల్లూరు :మన విశ్వవిద్యాలయాల విద్యార్థులు ప్రపంచ స్థాయిలో పోటీ పడాలనే లక్ష్యంతో సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అంతర్జాతీయ యూనివర్సిటీల ఆన్లైన్ కోర్సులను ఎడ్ ఎక్స్ సంస్థ ద్వారా అందిం చేందుకు ఒప్పందం చేసుకోవడం మనందరికి గర్వకారణమని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో ప్రముఖ ఆన్లైన్ కోర్సుల సంస్థ ఎడెక్స్ ప్రతినిధులు సిఎం ఆధ్వర్యంలో ఒప్పందాలను కుదుర్చుకున్నారు. ఈ కార్యక్రమానికి వర్చువల్ గా కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణం నుంచి విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి రామచంద్రారెడ్డి, సిడిసి డీన్ సిహెచ్ విజయ హాజరయ్యారు. కార్యక్రమంలో ఎడెక్స్ కోఆర్డినేటర్ డాక్టర్ హుస్సేనయ్య, డాక్టర్ ఉదయ్ శంకర్, కమ్యూనిటీ డెవలప్మెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ బివి జ్యోత్స్న, విక్రమ సింహపురి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

పలుచోట్ల నిరసన ర్యాలీలు, ధర్నాలు



నెల్లూరు రూరల్‌లో



ముత్తుకూరులో



టిపి గూడూరు



వెంకటాచలంలో



ఉలవపాడులో



వలేటివారిపాలెంలో



నెల్లూరులో అభివాదం చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు రూరల్

సంయుక్త కిసాన్ మోర్చా కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ మండలంలోని జొన్నవాడ రోడ్డు సెంటర్లో గ్రామీణ భారత్ బంద్ ను నిర్వహించారు. ఈ బందలో నెల్లూరు రూరల్ మండల కార్యదర్శి ఆలూరి తిరుపాలు, నాయకులు పి. జనార్దన్ లు పాల్గొని మాట్లాడారు. రైతులు పండించిన పంటలకు కనీసం మద్దతు ధరను చట్టం చేయాలని, స్వామినాథన్ కమిటీ సిఫార్సులను అమలు చేయాలని, విద్యుత్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని, వ్యవసాయ పంపుసెట్లకు ఇళ్లకు పెడుతున్న స్మార్ట్ మీటర్లను వెంటనే ఆపాలని, 2023 భూహక్కు చట్టాన్ని రద్దు చేయాలని, పేదలు సాగు చేసుకుంటున్న అన్ని రకాల భూములకు పట్టాలు ఇవ్వాలని, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, అసంఘటితరంగ కార్మికులకు రూ.26వేలు వేతనం ఇవ్వాలని, ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచాలని, అన్ని రకాల ఆహార వస్తువులపై జిఎస్‌టిని ఉపసంహరించాలని, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాలని, 2022 నూతన విద్యా విధానం చట్టాన్ని రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నెల్లూరు రూరల్ మండల నాయకులు అట్ల అనిల్, శ్రీపతి వెంకయ్య, అచ్చి అనంతయ్య, పేరత్తూరు నాగరాజు, పాదర్తి మస్తానయ్య, శ్రీపతి దయాకర్, ఐఎంఎల్ డిపో నాయ కులు డి. రావవరావు, దేవరపాళెం ఆటో కార్మిక సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుడ్లూరు

దేశ వ్యాప్తంగా కార్మిక సంఘాలు, రైతు సంఘాలు, కూలి, కౌలు రైతు సంఘాలు తల పెట్టిన, గ్రామీణ బంద్‌లో బాగంగా, గుడ్లూరు మండల కేంద్రంలో సిఐటియు, సిపిఎంల ఆధ్వర్యంలో తహాశీల్దార్ కార్యాలయం వద్ద నుండి, బస్టాండ్ సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహిం చారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు మాట్లాడారు. సీనియర్ నాయకులు మద్ది శెట్టి జాలయ్య మాట్లాడారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు కొండయ్య, రైతు నాయకులు దామా కృష్ణయ్య, పొందూరు కొండమ్మ, వెంకటేశ్వర్లు, ఖాదర్ బాషా, విజయలక్ష్మి, గుత్తి స్టాలిన్, లలిత, సుశీల పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వెంకటాచలం

మండలంలో కేంద్ర కార్మిక సంఘాలు, రైతు సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా గ్రామీణ బంద్ జయప్రదమైంది. రైతు, కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు అన్ని కార్యాలయాలు తిరుగుతూ అందర్నీ సమ్మెలో భాగస్వామ్యం చేస్తూ సమ్మె విజయవంత మయ్యేందుకు కషి చేశారు. ఈ సందర్బంగా ఎపి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఓడూరు వెంకట కష్ణయ్య మాట్లాడారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు జి.ఇరగాలయ్య , ముంగర చెంచురామయ్య, ఎస్.కె నజీర్‌బాషా, సుధాకర్, తుమ్మతాటి వెంకయ్య,ఉడత శ్రీనివాసులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వలేటివారిపాలెం

వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలో ముంచుతూ ప్రభుత్వ రంగ సంస్థలన్నీ కార్పొరేట్లకు కట్టబెడుతున్న మోడీ విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా శుక్రవారం జరుగుతున్న గ్రామీణ బంద్ పారిశ్రామిక సమ్మెలో భాగంగా మండల కేంద్రంలో సిఐటియు రైతు సంఘాల ఆధ్వర్యంలో స్టేట్ బ్యాంకు వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు జీవీబీ కుమార్, ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు మాదాల.రమణయ్య పాల్గొని మాట్లాడారు. కార్యక్ర మంలో సిఐటియు నాయ కులు ఎం.సుభాను, కె.రాధ, కే. చెంచులక్ష్మి, వి.వరలక్ష్మి, డి.సుజాత, ప్రశాంతి, సలోమి, సుభాషిణి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ముత్తుకూరు

ముత్తుకూరులో గ్రామీణ భారత్ బంద్ పారిశ్రామిక ప్రాంతమైన ఏపీ జెన్కోలో ర్యాలీ పామాయిల్ పోర్టు బైపాస్ రోడ్డును దిగ్బంధించడం జరిగింది. ముత్తుకూరులో బ్యాంకులు, పోస్ట్ ఆఫీస్, తహాశీల్దార్ కారా ్యల యం, దుకాణాలు, కాలేజీలు స్వచ్ఛం దంగా మూ సేశారు. అనం తరం ముత్తుకూరు ఆర్టీసీ బస్టాండ్ సెంటర్లో రాస్తారోకో నిర్వహించి తహాశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి వినతిపత్రం సమర్పించారు.కార్యక్రమంలో పాల్గొన్న వారు సిఐటియు జిల్లా కార్యదర్శి గోగుల శ్రీనివాసులు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు గడ్డం అంకయ్య, సిఐటియు మండల కార్యదర్శి గోడ భాస్కర్, నక్క రాధయ్య, బ్రహ్మదేవి మోహన్ రావు, పట్టపు జయరామయ్య, దుంపల ఏడుకొండలు, వెంకయ్య, మన్నే పద్మమ్మ, పఠాన్ నజీర్ బాషా, ఏడుకొండలు, కొమారి నందయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉలవపాడు

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఉలవపాడులో సిఐటియు ఆధ్వర్యంలో బంద్, ర్యాలీ, వ వా న వ ం ం నిర్వహించారు.మండల కేంద్రంలో సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మానవహారం నిర్వహించారు.

కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు జీవీబీ కుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో వాకా.లతా రెడ్డి, ఎస్.డి గౌస్ బాషా, ఎస్.డి. జహీర్, సి. హెచ్. ఇందిరావతి, మిట్టనొసల.సుబాను, నాగార్జున, గీత, కామాక్షమ్మ, ఎం పద్మ, పర్రె తిరుపతమ్మ, కష్ణకుమారి, తిరుపతమ్మ, శివలీల, గీత, ఆదిలక్ష్మి, ఆంటోనీ రెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-టిపిగూడూరు

నెల్లూరు జిల్లా ఆటో కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామీణ బంద్ నిర్వహించడం జరిగింది. ఈ సమ్మెలో పాల్గొన్న నరుకూరు సెంటర్ ఆటో యూనియన్ ఇందుకూరుపేట మండల ఆటో యూనియన్, టిపి గూడూరు, ఇందుకూరు పేట మండలాల సిపిఎం నాయకులు, కార్యకర్తలు, రైతు, వ్యవసాయ కార్మిక, కౌలు రైతు, భవన నిర్మాణ కార్మిక సంఘం, భూ పోరాట సభ్యులు పాల్గొన్నారు.ఆటో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మారుబోయిన రాజా, సిపిఎం మండల కార్యదర్శి వేగూరు వెంకయ్య, పచ్చా మధు, కోటేశ్వర రావు చాన్ బాషాలు మాట్లాడారు. కార్యక్రమంలో పరశురామయ్య, ఇందుకూరుపేట మైపాడు గంగపట్నం ఆటో యూని యన్ నాయకులు దయాసాగర్, వాసు ప్రసాద్, అశోక్, ప్రతాప్, మస్తాన య్య, కాల్తిరెడ్డి రమణమ్మ, ఈపూరు లక్ష్మయ్య, రాధయ్య, మారుబోయిన వెంకట శేషయ్య, వేణు, శరత్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న అధికారులు

కోవూరులో 'బర్డ్ ఫ్లూ'

ప్రజాశక్తి-కోవూరు : కోవూరు పట్టణ పరిధిలోని గుమ్మళ్లదిబ్బలో బర్డ్ ఫ్లూ వ్యాధి నిర్ధారణ కావడంతో నివారణ చర్యల్లో భాగంగా శుక్రవారం కాలనీలో ప్రత్యేకంగా పారిశుద్ధ్య చర్యలు చేపట్టినట్లు జెడిపి సిఇఒ కన్నమనాయుడు తెలిపారు. సచివాలయం-4లో శుక్రవారం ఆయన వైద్య ఆరోగ్యశాఖ, పశుసంవర్థకశాఖ, పోలీసు, రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖాధికారులతో ప్రత్యేకంగా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుమ్మళ్లదిబ్బలో మూడు నెలల పాటు కోడిమాంసం అమ్మకాలను నిషేధం విధించినట్లు తెలిపారు. ఇండ్లలో ఉన్న కోళ్లను తమ సిబ్బందికి తెలియజేస్తే వాటిని చంపి పూడ్చిపెట్టడం జరుగుతుందన్నారు. కోడిమాంసం భుజించరాదన్నారు. ఎక్కడైన నిర్ధారణలకు అతిక్రమించి కోడిమాంసం అమ్మకాలు చేసినట్లుగా తెలిస్తే పోలీసు అధికారులు వారిపై కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గుమ్మళ్లదిబ్బ నుంచి 10 కిలోమీటర్ల పరిధిలో కూడా 30రోజుల పాటు మాంసం దుకాణాలను మూసి వేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటారన్నారు. బర్డ్ ఫ్లూ వ్యాధిపై అప్రమత్తంగా ఉంచి ఎలాంటి ఇబ్బందులు వచ్చిన తక్షణమే వారిని ఆదుకొనేందుకు స్థానిక రైతుభరోసా కేంద్రంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సెంటర్లో తెలియజేయాలన్నారు. అనంతరం పిపి కిట్లు ధరించిన పశుసంవర్ధక శాఖ అధికారులు ఇంటింటికీ కోళ్ళ ఎన్ని ఉన్నాయో గుర్తించారు. వారం రోజుల పాటు కోడి మాంసం తినొద్దని వారికి సూచించారు. పంచాయతీ ఇఒ శివకుమార్ కాలనీలో అన్ని వీధుల పరిధిలో 10 ట్రాక్టర్ల వ్యర్థాలను తొలగించారు. క్రిమి కీటకాల నివారణ మందులు పిచికారి చేయించారు.

అధికారుల రాకతో కోళ్లు మాయం : బర్డ్ ఫ్లూ వ్యాధి చెందకుండా ఉండేందుకు అధికారులు ముందస్తు చర్యలో భాగంగా ఇంటింటికి తిరిగి కోళ్లను తీసుకెళ్తున్నారని తెలుసుకున్న ప్రజలు తమ ఇళ్లలో ఉంచుకున్న నాటు కోళ్లను అధికారులు కళ్ళుగప్పి పొలాల్లోకి తీసుకెళ్లిపోయారు. కొందరు తామే కోసుకొని తినేసినట్లు తెలిపారు. అధికారులు వాటిని సూచించారు. కార్యక్రమంలో పశుసంవర్థక శాఖ జెడి మహేశ్వరుడు, ట్రైని డిఎస్పి హేమలత, సిఐ టి వి శ్రీనివాసరావు, ఎస్ఐ రంగనాథ్ గౌడ్, ఎంపిడిఒ అంజనేయులు, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, వైద్య ఆరోగ్య సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.


నృత్యం చేస్తున్న విద్యార్థులు

'నలంద'లో వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-కావలి : స్థానిక గాయత్రి నగర్ మెయిన్ బ్రాంచ్ నలంద ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో 34వ వార్షికోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కావలి డిప్యూటీ ఎడ్యుకేషనల్ అధికారి పి.రఘురామయ్య ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కావలి నలంద విద్యాసంస్థ గత 34ఏళ్లుగా ఎన్నో ఘన విజయాలు సాధించి, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతుండడం ఆ సంస్థ సాధిస్తున్న ఘన విజయాలుగా భావించవచ్చని సంస్థ నిర్వాహకులను ఘనంగా అభినందించారు. మరో ముఖ్య అతిథి కావలి విద్యాశాఖాధికారి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ నలంద కరస్పాండెంట్ మజహర్ అహమ్మద్ విద్యా సంస్థలను స్థాపించి, దినదిన ప్రవర్ధమానంగా నడుపుతూ, ఉత్తమ విద్యార్థులను తయారు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ మజహర్ అహమ్మద్ మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా తయారై వచ్చి, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని, ఆహూతులను ఆకట్టుకోవడం అభినందనీయమన్నారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు


యువతతో కావ్యా క్రిష్ణారెడ్డి

నిర్వహించారు. కార్యక్రమంలో [illegible] వసం, ప్రధానోపాధ్యాయురాలు ఉమ, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కావ్య క్రిష్ణారెడ్డికి అభినందనలు

ప్రజాశక్తి-కావలి : తొలిసారి ఓటు హక్కు పొందిన యువతకు కావ్యకే ఓటు- అభివృద్ధికి ఓటు అంశం నినదించింది. శుక్రవారం పట్టణంలోని పలుప్రాంతాల నుంచి వచ్చిన యువకులు ముసునూరు టిడిపి కార్యాలయంలో ఇన్‌ఛార్జ్ కావ్యా క్రిష్ణారెడ్డిని కలిసి అభినందించారు. వారితో కలిసి ఓటు హక్కు పొందినవారు కూడా అభివృద్ధి జరగాలంటే కావ్యా రావాలంటూ నినదించారు. ఈ సందర్భంగా కావ్యా క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎంఎల్ఎ ప్రతాప్‌కుమార్‌రెడ్డి అభివృద్ధిని మరిచి వ్యక్తిగత ఆదాయవృద్ధికి మాత్రమే శ్రమిస్తున్నారంటూ విమర్శించారు. 50రోజులపాటు శ్రమించి తన విజయానికి కృషి చేస్తే 60 నెలల పాటు నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతానన్నారు. పారిశ్రామికరంగంలో కృషి


మాట్లాడుతున్న డాక్టర్ విజయకుమార్ నాయక్

చేస్తానని, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానన్నారు. విజయం సాధించిపెట్టే వరకు విశ్రమించవద్దని స్పష్టం చేశారు.

సామూహిక ప్రథమశ్రేణి క్షేత్ర ప్రదర్శనలు

ప్రజాశక్తి-మర్రిపాడు : కృషి విజ్ఞాన కేంద్రం నెల్లూరు సస్యరక్షణ శాస్త్రవేత్త డాక్టర్ విజయ్ కుమార్ నాయక్ ఆధ్వర్యంలో బూదవాడ గ్రామంలో నువ్వు పంటలో సామూహిక ప్రథమ శ్రేణి క్షేత్ర ప్రదర్శనను రైతులతో కలసి నిర్వహించారు. సామూహిక ప్రథమ శ్రేణి క్షేత్ర ప్రదర్శనలో రైతులకు నువ్వు పంటను ఆశించే బూడిద తెగులు, పేను తెగులు, ఆకుముడత తెగుళ్ల నివారణకు మ్యాంకోజెబ్, మిథియల్ సీరిడ్, నీటిలో కరిగే గంధకం మందులను 50మంది రైతులకు పంపిణీ చేశామని తెలిపారు. ప్రస్తుతం నువ్వులో బూడిద తెగులు గమనించినట్లయితే నివారణకు నీటిలో కరిగే గంధకం 3గ్రాములు లీటరు నీటికి కలుపుకొని పిచికారి చేయాలని తెలియజేశారు. మండల వ్యవసాయాధికారి రామ్మోహన్ మాట్లాడుతూ కృషి విజ్ఞాన కేంద్రం నెల్లూరు ఆధ్వర్యంలో బూదవాడ గ్రామంలో నువ్వు పంటలో పురుగులు, తెగుళ్ల నివారణకు ఇచ్చిన మందులను సక్రమంగా ఉపయోగించుకోవాలని తెలిపారు.

భారత గ్రామీణ బంద్ విజయవంతం


ఆత్మకూరులో..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు పట్టణంలోని దేశవ్యాప్తంగా గ్రామీణబంద్ పారిశ్రామిక సమ్మెను నిర్వహించాలని సంయుక్త కిసాన్ మోర్చా కార్మిక సంఘాల ఐక్యవేదిక (సిఐటియు) పిలుపుమేరకు గ్రామీణ భారత్ బంద్, పారిశ్రామిక సమ్మె భారీగా కార్మిక సంఘాలు రైతులు పాల్గొని గ్రామీణ భారత్‌బంద్‌ను విజయవంతం చేశారు. ముందుగా ఆత్మకూరు ఆర్‌టిసి బస్టాండ్ వద్ద నుండి కార్మిక సంఘాలు, రైతుసంఘాల నాయకులు, కార్యకర్తలకు పాల్గొని మెయిన్ బజార్ నుండి మున్సిపల్ బస్టాండు అంబేద్కర్ విగ్రహం వరకు సమ్మె కొనసాగించారు. అనంతరం సిఐటియు నాయకులు, రైతుసంఘాల నాయకులు కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్రంలో మోడీ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయం నుండి రైతులను కార్పొరేట్లకు కారుచౌక పెట్టేందుకు చట్టాలు చేస్తూ ఉందన్నారు. బిజెపి చేస్తున్న కార్మిక రైతాంగ ప్రజావ్యతిరేక చర్యలను ఎండగట్టేందుకు నిరసన ప్రదర్శనలు చేస్తున్నట్లు వివరించారు. కష్టపడే రైతన్న తమ పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక చేస్తున్న కష్టానికి సరైన ఫలితం లేక ఇబ్బందులు పడుతున్నారని, రైతులకు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని కోరారు. కృష్ణపట్నం పోర్టు కంటైనర్ టెర్మినల్ మూసివేతను ఉపసంహరించుకోవాలని, సోమశిల ఆప్రాన్ మరమ్మతులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు జివి శివప్రసాద్, సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు ఆత్మకూరు నాగయ్య, కొండమూరి హజరత్తయ్య, కౌలు రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు గంటా లక్ష్మీపతి, ఎపి రైతుసంఘం అధ్యక్ష కార్యదర్శులు కృష్ణ ప్రసాద్, కృష్ణమోహన్, మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ షేక్ సందాని, ఎం నాగేంద్ర, న్యాయవాది శేషారెడ్డి, ఆర్‌టిసి ఎస్‌డబ్ల్యుఎఫ్ నాయకులు మహమ్మద్ అలీ, భాస్కర్, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి రాధమ్మ, రమణమ్మ, మున్సిపల్ కార్మికులు యూనియన్ నాగేంద్ర, ఐద్వా నాయకురాలు గుల్జార్ బేగం, కొండా లక్ష్మమ్మ, ఎల్ఐసి యూనియన్ నాయకులు ప్రభాకర్, రమేష్, ఆవాజ్ కమిటీ మండల అధ్యక్షులు ఎస్దాని, విద్యుత్ శాఖ యూనియన్ మస్తాన్, మహేష్ రెడ్డి, పెంచలరావు, డివైఎఫ్ఐ నంద శీను, ఎస్ఎఫ్ఐ నాయకులు ఖాదర్ బాషా, తదితరులున్నారు.


లింగసముద్రంలో...

తల పెట్టిన గ్రామీణ బంద్ సిఐటియు ఆధ్వర్యంలో లింగసముద్రంలో కోటయ్య సమాధి దగ్గర జరిగింది. శుక్రవారం ఈ బంద్ కార్యక్రమంలో పాల్గొన్న సిఐటియు జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు మాట్లాడారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ నాయకులు రమాదేవి, ప్రభావతి, ప్రమీల, ఫరిమా, భవన కార్మికుల నాయకులు హజరత్, సుధాకర్, దగ్గు రవి, సురేష్, తదితరులు పాల్గొన్నారు.



జలదంకిలో...

ప్రజాశక్తి-జలదంకి : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేపడుతున్న ప్రభుత్వ కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశ వ్యాప్తంగా బంద్‌లో భాగంగా శ్రమజీవులు హక్కు కోసం రైతు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక బస్టాండు సెంటర్ నుండి తహశీల్దారు కార్యాలయం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం వ్యకాసం జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరు మాల్యాద్రి, సిపిఐ ఎపి వ్యకాసం జిల్లా అధ్యక్షులు దమ్ము దర్గాబాబు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ సర్కార్ అధికారంలోకి 10 సంవత్సరాల కాలంలో వ్యవసాయం నుండి రైతులను బయటకు నెట్టివేసి కార్పొరేట్లకు దారదత్తం చేసేందుకు కార్మికుల ఉద్యోగుల శ్రమను కార్పొరేట్లకు కారు చౌకాగా కట్టబెట్టేందకు చట్టాలు చేశారని స్వామినాథన్ కమిటీ సిఫార్సులు అమలుజేయాలన్నారు. ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ నిధులు తగ్గిస్తున్న మోడీ ప్రభుత్వం ఉపాధి కూలీలకు ఉపాధి పని కల్పించాలన్నారు. ఉపాధి పథకాన్ని పరిరక్షించాలన్నారు. విద్యుత్ చట్టసవరణ బిల్లును ఉపసంహరించు కోవాలని, చుక్కల భూములు బంజరు భూములన్నింటికీ పట్టాలు ఇవ్వాలని, రైతుల ప్రయోజనాలు అనుగుణంగా సమగ్ర పంటల బీమా పథకాన్ని ప్రవేశపెట్టాలని కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి ఆనందరావు, సిపిఐ వ్యకాసం నాయకులు అరుమూరు సుబ్రమణ్యం, కాంగ్రెస్ నాయకులు వేలమూరి శివ శేఖర్ రెడ్డి, సిపిఎం వ్యకాసం మండల కార్యదర్శి ఆంథోని బాబు, ఎపి రైతుసంఘం జిల్లా కమిటీ సభ్యులు రావి మాల్యాద్రి, యానాదయ్య, తదితరులు పాల్గొన్నారు.



ఉదయగిరిలో...

ప్రజాశక్తి-ఉదయగిరి : దైవ భక్తితో ప్రజలను మోసం చేసేందుకు మరోసారి బిజెపి ప్రజల్లోకి వస్తుందని ప్రతి ఒక్కరూ గుర్తించి 2024లో జరిగే ఎన్నికల్లో తరిమికొట్టేందుకు సిద్ధంగా ఉండాలని ఎపి రైతుసంఘం నాయకులు కాకు వెంకటయ్య పేర్కొన్నారు. శుక్రవారం దేశవ్యాప్త గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మెను సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ అంబాని, అదాని లాంటి కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పి మన దేశ సంపద అంతా దోచుకున్నారని తెలిపారు. 2014 ఎన్నికల్లో కేంద్రప్రభుత్వం ప్రజలకు అన్ని చేస్తామని కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి మళ్లీ 2019లో ఇండియా పాకిస్థాన్‌కు యుద్ధం జరుగబోతుందని జనాలను భయభ్రాంతులకు గురి చెసి మళ్లీ అధికారంలోకి వచ్చిందన్నారు. 2024లో రామున్ని బిజెపి పార్టీలో చేర్చుకొని రామాలయం కట్టించామని చెబుతూ ప్రజలను పక్క దారి పట్టించే వాగ్దానాలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఫర్దిన్ భాషా, ఎంపిటిసి కాకు విజయ, సిఐటియు, ప్రజాసంఘాల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - లింగసముద్రం : దేశ వ్యాప్తంగా కార్మిక సంఘాలు రైతు సంఘాలు


కావలిలో...

ప్రజాశక్తి-కావలి రూరల్ : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నల్ల చట్టాలను రద్దు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరణ ఆపాలని రైతు పంటలకు చట్టం చేయాలని పెరిగిన ధరలు తగ్గించాలని కనీస వేతనాలు అమలు చేయాలని ఇంకా మరికొన్ని డిమాండ్ల పరిష్కారం కోసం సంయుక్త కిసాన్ మోర్చా కార్మిక కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపు మేరకు శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ వద్ద నుండి కార్మికులు ప్రదర్శన చేపట్టారు. గాంధీబొమ్మ, కోర్టు సెంటర్, పొట్టి శ్రీరాములు బొమ్మ, వద్ద నుండి తిరిగి ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ వరకు భారీ ప్రదర్శన కొనసాగింది. అనంతరం అక్కడ కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత 44కార్మిక చట్టాలను సవరించిందని నాలుగు ప్రమాదకరమైన లేబర్ కోడ్లను తీసుకొచ్చిందని వీటి వల్ల రైతులు కార్మికులు ఇబ్బందులు పడే పరిస్థితులు వచ్చాయన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలపై విసిగి వేసారిన కార్మికులు రైతులు ప్రజలు రోడ్లెక్కి పోరాటాలు సాగిస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని అందులో భాగంగా ఇంటి పన్ను కరెంటు ఛార్జీలు నీటి పన్ను భారాలు ప్రజలపై మన ప్రభుత్వం మోపిందని ఈ రెండు ప్రభుత్వాలకు త్వరలో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు పసుపులేటి పెంచలయ్య, జి.మధుసూదన్ రావు,సిపిఐ నాయకులు బలిజేపల్లి వెంకటేశ్వర్లు, కె.నాగ రాజు, సిపిఐ ఎంఎల్ నాయకులు లక్ష్మి రెడ్డి, స్త్రీ విముక్తి సంఘటన నాయకురాలు శ్యామల, సిఐటియు నాయకులు వై కృష్ణమోహన్, కె.జాన్, ఎఐటియుసి నాయకులు చిన్ని, రాజు గోపాల్, కె.నరసింహారావు, తన్నీరు వెంకటేష్, మల్లీ అంకయ్య, గుంజి కిషోర్, సిఐటియు యూనియన్ నాయకులు తురక సీనయ్య, టి పోలయ్య, బాబు, ఒంగోలు రమేషు, బిడదల మహేష్, వై.నారాయణ, మహిళా నాయకులు రాజ్యలక్ష్మి, నారాయణమ్మ, ప్రభావతి, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



మర్రిపాడులో..

ప్రజాశక్తి-మర్రిపాడు : దేశవ్యాప్త గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మెను, వ్యవసాయ కార్మికులు, రైతుసంఘాలు నాయకులు నెల్లూరు - ముంబై జాతీయ రహదారిపై నిరసనలు తెలియజేశారు. ఈ నిరసనలో పాల్గొన్న ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చకుండా, రైతులకు మద్దతు ధర గ్యారెంటీ చట్టం చేస్తామని తెలిపారు. దానికి అనుకూలంగా ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చమని 2016లో సుప్రీంకోర్టుకు వెళ్తే అమలు పరచలేమని చెప్పారన్నారు. భారతదేశంలో కరోనా పెద్దఎత్తున రావడంతో కార్మికులకు సంబంధించిన చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చారన్నారు. అలాగే రైతులకు వ్యతిరేకంగా మూడు నల్ల చట్టాలను తీసుకురావడంతో రైతులు 13 నెలలు వీరోచితంగా పోరాటం తర్వాత ప్రధాని మోడీ క్షమాపణ చెప్పి ఆ చట్టాలను రద్దు చేశారన్నారు. రైతులకు మద్దతు ధర గ్యారెంటీ చట్టాన్ని అమలు చేయాలని, మోటార్లకు మీటర్లు పెట్టే పద్ధతిని రద్దు చేయాలని, భారతదేశంలోని పారిశ్రామికీకరణకు సంబంధించిన అన్నింటినీ రద్దు చేసి పారిశ్రామిక వేత్తలకు, బడా నేతలకు అమ్ముతున్నారని విమర్శించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎస్‌డి రహంతుల్లా, సిఐటియు మండల కార్యదర్శి రత్నయ్య, అధ్యక్షులు శ్రీనివాసులు, రైతు సంఘం నాయకులు సుధాకర్, తిరుపతి, అంగన్‌వాడీ ప్రాజెక్టు నాయకురాలు లక్ష్మి చంద్రకళ, శాంతికుమారి, రైతుసంఘం నాయకులు లక్ష్మయ్య, రైతులు పాల్గొన్నారు.


అనంతసాగరంలో...

ప్రజాశక్తి-అనంతసాగరం : దేశవ్యాప్త సమ్మెలో భాగంగా శుక్రవారం సిఐటియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో కార్మిక, కర్షక ర్యాలీని బస్టాండ్ సెంటర్ నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద డిప్యూటీ తహశీల్దారుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం మండల కార్యదర్శి అన్వర్ బాషా మాట్లాడుతూ నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోని బిజెపి ప్రభుత్వం కేంద్రంలో అధికారులకు ఇచ్చిన తర్వాత కార్మికుల పైన విపరీతమైన పనిభారం పెరిగే విధంగా చట్టాలు చేస్తూ కార్మికులను కార్పొరేట్ శక్తులకు బానిసలుగా మార్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. దాంట్లో భాగంగానే కార్మిక చట్టాన్ని రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడం జరిగిందన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం స్కీములకు సంబంధించి అధిక నిధులు కేటాయించకుండా ఐసిడిఎస్ ఇలాంటి సంస్థలను నిర్వీర్యం చేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఆశా వర్కర్లపై విపరీతమైన పనిభారం పెరిగి ఆశావర్కర్లు తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారన్నారు. అలాగే వెలుగు విఒఎల మూడు సంవత్సరాల కాల పరిమితి రద్దుచేసి పూర్తిస్థాయిలో ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. అలాగే భవన నిర్మాణం సంక్షేమ బోర్డును బలోపేతం చేసి భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు నుండి పథకాలను ఇవ్వాలన్నారు. విద్యుత్ రంగంలో కాంట్రాక్ట్ ఉద్యోగులు సంఖ్య పెరిగిపోతుందని కాంట్రాక్టు ఉద్యోగులందరినీ పర్మినెంట్ ఉద్యోగులుగా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రైతులకు సంబంధించి కనీస మద్దతు ధర చట్టం తీసుకురావాలని ఆహార పదార్థాలపై విధించిన జిఎస్‌టిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతుసంఘం మండల కార్యదర్శి ఉప్పలపాడు మస్తాన్, సిఐటియు మండల అధ్యక్షులు మీరా మొహిద్దీన్, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు సునీత, శైల, బుజ్జమ్మ ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రమీల, ధనమ్మ, వసంత విద్యుత్ రంగం నాయకులు హరి, ఆశిక్, సిఐటియు నాయకులు వెంకటేష్, మస్తాన్, బాలేష్ పాల్గొన్నారు.


కోవూరులో..

ప్రజాశక్తి-కోవూరు : కోవూరులోని బజార్ సెంటర్లో దేశవ్యాప్త గ్రామీణ బంద్‌కు మద్దతుగా ప్రజా సంఘాలు రాస్తారోకో చేసి ప్రజలకు కరపత్రాలు అందించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు గండవరపు శేషయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అమలు జరపడంలో పోటీ పడుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధులను ముఖ్యమంత్రి ప్రచార ఆర్భాటాలకు వాడుకుంటూ ఐదేళ్ల కాలంలో ఒక్క ప్రమాద బీమా కూడా కార్మికులకు అందలేదన్నారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు సుబ్బారావు, బాబు, పెద్దఅబ్బయ్య, అప్రోజ్, శ్రీనివాసరావు, విజయమ్మ, రమణమ్మ, చాంద్ బాషా, ఖాజావలి, విజయ్ కుమార్, మోహన్, కాలేషా, వెంకటేశ్వర్లు, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.


బుచ్చిలో...

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాళెం : డ్రైవర్ల పాలిటి శాపంగా ఉన్న హిట్ అండ్ రన్ మోటార్ ట్రాన్స్‌పోర్ట్ చట్టం 106(1,2) రద్దు చేయాలని సిఐటియు మండల కార్యదర్శి మల్లికార్జున అన్నారు. గ్రామీణ బంద్, సమ్మెలో భాగంగా శుక్రవారం సిఐటియు కార్యాలయం నుండి బస్టాండ్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రాలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాల అవలంబిస్తుందన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి, కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్లు తీసుకుని వచ్చిందని ఆరోపించారు. రైతులకు నష్టం కలిగించే మూడు నల్ల చట్టాలను తీసుకుని వచ్చి రైతాంగం వెన్నువిరిసిందన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం ట్రాన్స్‌పోర్ట్ చట్టాన్ని, రైతు నల్ల చట్టాలు రద్దు చేయాలని, రైతులకి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు జానీ భాషా, పొతంశెట్టి శ్రీనివాసులు, షేక్ ఖాదర్ భాషా, షేక్ మునీర్ అహ్మద్, రాధయ్య, చెరుకు రైతు సంఘం నాయకులు గండవరపు శ్రీనివాసులు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తంబి రమణయ్య, రైతు సంఘం నాయకులు పుత్తేటి మల్లికార్జున, వంజివాక కృష్ణప్రసాద్, కౌలు రైతుసంఘం నాయకులు ఆనంద్ కుమార్, గరికపాటి సురేష్, యువజన సంఘం నాయకులు దత్తశ్రీ కోటయ్య, మద్దిశెట్టి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కొడవలూరు : వ్యవసాయం నుంచి రైతులను బయటకు నెట్టేసిందాన్ని


కొడవలూరులో...

కార్పొరేట్ లకు కట్టబెట్టి రైతుల శ్రమను దోపిడీ చేసే చట్టాలను కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని దానిని వెంటనే రద్దు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు గోనె దయాకర్ డిమాండ్ చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా కార్మికుల సంఘాల ఐక్యవేదిక తలపెట్టిన గ్రామీణ భారత్ బంద్‌లో భాగంగా మండలంలోని నార్తు రాజుపాలెం శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రైతు కార్మిక సంఘాల నాయకులు పి దేవకుమారి టి నరసింహ, ఎస్ డి మహబూబ్ బాషా, బి నాగమ్మ, ఎస్ కె మహబూబ్బాషా, ఏ చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు.



బిట్రగుంటలో...

ప్రజాశక్తి-బిట్రగుంట : కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని సిపిఎం మండల కార్యదర్శి తుమ్మల వెంకయ్య పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా కేంద్ర రైతు సంఘాలు, కార్మిక సంఘాలు ఇచ్చిన బంద్ పిలుపు మేరకు శుక్రవారం బోగోలు సిఐటియు ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద బంద్ నిరసన కార్యక్రమాన్ని చేపట్టి తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ విజయలక్ష్మికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం కార్యదర్శి తుమ్మల వెంకయ్య, మండల సిఐటియు కార్యదర్శి చల్ల నరహరి మాట్లాడారు. బోగోలు మండలం భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రెసిడెంట్ ఎస్.కె.బాదుల్లా, కోశాధికారి తుమ్మల సీనయ్య, తిరుపతిరావు, మండల వ్యవసాయ కార్యదర్శి భాస్కర్, బిజ్జం కృష్ణారెడ్డి, పొట్లూరి శ్రీనివాసులు, ఎస్.కె.అన్వర్ బాషా, ఎన్.రామయ్య, భవన నిర్మాణ కార్మికులు, ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.


దగదర్తిలో...

ప్రజాశక్తి-దగదర్తి : రైతు రుణమాఫీ మీటర్ల తొలగింపు, రైతు సమస్యల పరిష్కారాల కోసం ఢిల్లీలో చేపడుతున్న రైతుల దీక్షకు మద్దతుగా దగదర్తి మండలంలోని సిపిఎం పార్టీ నాయకులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం పోస్ట్ ఆఫీస్ బ్యాంకు ప్రభుత్వ కార్యాలయాలు మూసివేశారు. అనంతరం తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు రుణమాఫీ వెంటనే చేయాలని అదేవిధంగా మీటర్లను తొలగించాలని రైతుల డిమాండ్ చేస్తున్నారు. కార్యక్రమంలో గోపసాని రమేష్, ఒంటేరు సుధాకర్, చల్లా మాల్యాద్రి, పెరికల మాల్యాద్రి, గురజాల వెంకటేశ్వర్లు, మంద సీనయ్య, మంద మహేష్, గొల్లపల్లి వెంకటరమణయ్య, మాదాల రాము, గోపసాని మధు, తదితరులు పాల్గొన్నారు.


అల్లూరులో...

ప్రజాశక్తి-అల్లూరు : మండల పరిధిలోని సిపిఎం, నాయకులు కార్మిక సంఘాలు సంయుక్త కిసాన్ మోర్చా పిలుపుమేరకు గ్రామీణ భారత్ బంద్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు టౌన్ కన్వీనర్ షేక్ రషీద్ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మెడలు వంచి కార్మిక కర్షక హక్కులను సాధించేందుకే అల్లూరు పట్టణంలో సార్వత్రిక సమ్మెలో భాగంగా గ్రామీణ భారత్ బంద్ చేపట్టినట్లు తెలిపారు. మండల కార్యదర్శి పాటి బాస్కర్ మాట్లాడుతూ పేద మధ్యతరగతి రైతులందరికీ కేంద్ర ప్రభుత్వం ఒకేసారి రుణమాఫీ చేయాలన్నారు. సిఐటియు కంచుపాటి విజియాలక్ష్మి, ఆశా మండల అధ్యక్షురాయలు రాధ, అనురాధ, సీనమ్మ, సుభాషిణి, తదితరులు, ఆటో కమిక సంగం, వేడుకొండలు, షేక్ బాబ్జీ, పారిశుధ్య కార్మికులు, శీనయ్య, లక్ష్మీ, తిరుపతయ్య, తిరుపరతమ్మ, రాజేశ్వరి, సరిత పాల్గొన్నారు.

లబ్ధిదారుల చెంతకే సంక్షేమం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో గడప దాటకుండానే లబ్ధిదారుల చెంతకే సంక్షేమ పథకాలు అందాయని, ప్రతిఒక్క కుటుంబాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేసి అన్ని వర్గాలను ఆదుకున్నారని, అలాంటి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 23వ వార్డు పరిధిలోని నెల్లూరుపాళెంలో విజయీభవ యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత వార్డు పరిధిలో నూతనంగా నిర్మించిన సిమెంటు రోడ్డును ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి లాంచనంగా ప్రారంభించారు. అనంతరం దివంగత మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్థానిక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి విజయీభవ యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డు పరిధిలో ఎంఎల్ఎ మేకపాటి పర్యటిస్తూ ప్రజలను జగనన్న సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. సచివాలయంలో తెలిపిన సమస్యలు పరిష్కారమవుతున్నాయా.. సంక్షేమ పథకాలు ఎలా అందుతున్నాయనే అంశాలను గురించి ఎంఎల్ఎ మేకపాటి స్థానికులను అడిగి తెలుసుకుంటూ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మేకపాటి మాట్లాడుతూ దేశంలోనే ఏ ముఖ్యమంత్రి అందించలేనన్ని సంక్షేమపథకాలను ప్రజలందరికీ అందజేశారని, మేనిఫెస్టోకు నిజమైన అర్థం చెప్పిన ముఖ్యమంత్రి మా జగనన్నే అన్నారు. ప్రతి పంచాయతీకి, ప్రతి వార్డును అభివృద్ధి చేసేందుకు పూర్తి సహకారం ప్రజాప్రతినిధులకు అందజేశారన్నారు. నెల్లూరుపాళెం వార్డు పరిధిలో సంక్షేమాభివృద్ధి పనుల కింద రూ.17.29 కోట్లను ప్రజలకు ముఖ్యమంత్రి జగనన్న అందచేశారని, రూ.1.85 కోట్ల నిధులను జగనన్న లే అవుట్‌కు ఖర్చు చేయడం జరిగిందన్నారు. స్వంత స్థలాలు కలిగిన వారికి 34.1 లక్షలు అందచేశారని తెలిపారు. అంతేకాక గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా రూ.20.4లక్షలను అభివృద్ధి పనులకు అందజేసినట్లు వివరించారు. అంతేకాక ప్రతి వార్డును అభివృద్ధి చేసేందుకు ముందుగానే మేనిఫెస్టోను సిద్ధం చేసి ఫ్లెక్సీ రూపంలో వార్డులోనే ఏర్పాటు చేస్తున్నామని, రానున్న ప్రభుత్వంలో ఆ మేనిఫెస్టోలో చెప్పిన పనులన్నింటినీ పూర్తి చేయనున్నట్లు వివరించారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు తమ దృష్టికి తీసుకొచ్చిన సిమెంటు రోడ్లు, సైడు కాలువులు, శ్మశానవాటికకు మౌలిక వసతుల కల్పనతో పాటు సెంటరల్ లైటింగ్ పనులు కూడా రానున్న రోజుల్లో పూర్తి చేస్తామని హామీ ఇస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో జరుగుతున్న సంక్షేమాభివృద్ధిని గుర్తించి ప్రజలు ఓటు వేయాలని కోరారు. రాష్ట్రంలో రైతుల, మహిళా పక్షపాతిగా వారి గుండెల్లో ముఖ్యమంత్రి జగనన్న చిరస్థాయిగా స్థానం సంపాదించుకున్నారని, ఆయనకు మనం ఇచ్చిన మాట ప్రకారం 175కు 175 స్థానాల్లో విజయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమం స్థానిక వార్డు కౌన్సిలర్ చెరుకూరు కామాక్షయ్య నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య, పట్టణ అధ్యక్షులు అల్లారెడ్డి ఆనందరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ డాక్టర్ శ్రావణ్ కుమార్, ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఫజులుల్లా, మున్సిపల్ కౌన్సిలర్లు శివకోటారెడ్డి, మహబూబ్ బాషా, ఎం.రాజశేఖర్, గంధళ్ళ వేణు, కొప్పోలు రమాదేవి, సయ్యద్ నౌషాద్ బేగం, ఐ వి రమణారెడ్డి, నోటి వినయ్‌కుమార్ రెడ్డి, కొండా వెంకటేశ్వర్లు, సయ్యద్ జమీర్, చెరుకూరు శ్రీనివాసులు నాయుడు, కొప్పోలు చిన్నపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సొంత నిధులతో ఆర్థిక సాయం : 23వ వార్డులో విజయీభవ కార్యక్రమంలో పర్యటిస్తున్న ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డికి స్థానిక ప్రజాప్రతినిధులు షేక్ మహబూబ్ బాషా అనే వ్యక్తికి బ్రెయిన్ స్ట్రోక్ తగిలి కళ్లు కనిపించడం లేదని, కుటుంబ పరిస్థితి దయనీయంగా ఉందని ఎంఎల్ఎ మేకపాటి దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించిన ఎంఎల్ఎ ఆమెకు రూ.50వేలు సొంత నిధులను అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. కుటుంబ పెద్దను జాగ్రత్తగా చూసుకోవాలంటూ కుటుంబసభ్యులకు సూచించారు.


మాట్లాడుతున్న ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి

కార్యకర్తల రుణం తీర్చుకుంటా..

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ : వైసిపి నేతల వేధింపులకు తట్టుకొని నిలబడ్డ ప్రతి కార్యకర్తను గుర్తుపెట్టుకుని ప్రభుత్వం రాగానే జనసేన, టిడిపి కార్యకర్తల రుణం తీర్చుకుంటానని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 25వ డివిజన్, బుజబుజ నెల్లూరుకు చెందిన బాబు, సి.హెచ్. రమణయ్య, శ్రీనివాసులు, మునిస్వామి వారి మిత్రబృందం. 29 డివిజన్ గాంధీనగర్ కు చెందిన కొంతమంది వైసిపి నేతలు ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో గురువారం చేరారు. వారికి పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలంతా టిడిపి వైపు చూస్తున్నారని, నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో పలువురు వైసిపి నేతలు టిడిపిలో చేరేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారని ఎన్నికల నోటిఫికేషన్ కు ముందు కొంతమంది ఎన్నికల నోటిఫికేషన్ తర్వాత మరి కొంతమంది తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారు.కార్యక్రమంలో జెన్ని రమణయ్య, మాతంగి కృష్ణ, నరసింహ గిరి, పిగిలం నరేష్, తదితరులు పాల్గొన్నారు.



సేవా కార్యక్రమాలు ప్రారంభం

ప్రజాశక్తి-కావలి : స్థానిక 38వ వార్డులో కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి శుక్రవారం పర్యటించి పలు సేవా కార్యక్రమాలు ప్రారంభించారు. 38వార్డులో ప్రజలను ఆప్యాయతంగా పలకరిస్తూ, ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదో అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైకుంఠపురం 38వ వార్డులో 3వ లైన్ వీధి విద్యుత్ ట్రాన్స్‌ఫారం, అండర్ పాస్ బ్రిడ్జికి వెళ్లే మార్గంలో విద్యుత్ ట్రాన్స్‌ఫారంను తన చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ గుడ్డూరు మాల్యాద్రి మాట్లాడుతూ గత 10 సంవత్సరాలు నుండి 38వ వార్డ్ వైకుంఠపురంలో లోఓల్టేజ్ వస్తుందని స్థానిక ప్రజలు ఎంఎల్ఎ దృష్టికి తీసుకువచ్చారని ఎంఎల్ఎ వెంటనే స్పందించి 2 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్స్ వేయించారన్నారు. అలాగే 38వార్డ్‌లో రూ.40 లక్షల సిసి రోడ్లు, డ్రైయిన్స్ కేటాయించారని కావలి నియోజకవర్గ అభివృద్ధి చెందాలంటే ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి ముచ్చటగా మూడోసారి ఎంఎల్ఎగా గెలిపించి మంత్రి స్థానంలో కూర్చునిపెట్టాలని కోరారు. 38, 35, 36వార్డ్ ప్రజలు భారీ మెజార్టీ ఇవ్వాలని ప్రతిజ్ఞ ముఖంగా తెలిపారు. కార్యక్రమంలో 38వార్డ్ మాజీ కౌన్సిలర్ గుడ్డూరు మాల్యాద్రి, వైసిపి నాయకులు ఏగూరు చిన పుల్లయ్య, గోవింద రెడ్డి, పరుసు మాల్యాద్రి, పెనుమల్లి అశోక్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

గ్రామాల్లో వైద్య సేవలు



ప్రజాశక్తి - లింగసముద్రం : జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు నేరుగా వైద్య సేవలు అందించే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని మండల పరిషత్ అధ్యక్షులు యు.శేషుబాబు అన్నారు. శుక్రవారం మండలంలోని ముత్యాలపాడు గ్రామంలోని సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష ద్వారా అందుతున్న వైద్యసేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామానికి వచ్చి వైద్యం అందిస్తున్న వైద్యుల సేవలను వినియోగించుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా 517 మందికి వివిధ వైద్య పరీక్షలు చేశారు. వారికి అవసరమైన మందులు అందజేశారు.డాక్టర్ అనురాధ,డాక్టర్ కళ్యాణ్‌కుమార్, డాక్టర్ నాగమణి వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో సిహెచ్ శ్రీనివాసులు, వైసిపి నాయకులు వల్లిగుంట వెంకటేశ్వర్లు, కన్న రాజారావు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు తాగునీరు సరఫరా



ప్రజాశక్తి-ఉదయగిరి : బిసి కాలనీ, పూసల కాలనీ, ఎస్‌టి కాలనీలలో ట్యాంకర్లతో తాగునీటి సరఫరా చేస్తూ వారి దాహార్తిని తీరుస్తున్న బిట్ -3 ఎంపిటిసి షైక్ ఎంపిటిసి మట్ల శాంతి ఆధ్వర్యంలో వైసిపి బిసి నాయకులు మట్ల రామయ్య, లక్ష్మయ్య తమ సొంత నిధులతో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టారు. ప్రతిచోటా లాగా ప్రజలకు తాగునీరు అందిస్తున్నామని పట్టణంలో నీరు అవసరమైన ప్రజలు తమకు తెలపాలన్నారు.

పంటలు పరిశీలన



ప్రజాశక్తి-సీతారామపురం : మండల పరిధిలోని పలు గ్రామాలలోని పంటలను కృషి విజ్ఞాన కేంద్రం నెల్లూర్ సస్యరక్షణ విభాగ శాస్త్రవేత్త డాక్టర్ డి.విజయకుమార్ నాయక్ సందర్శించారు. రాగిలో ప్రస్తుతం అగ్గి తెగులు గమనించారు. దాని నివారణకు ట్రైసైక్లోజోల్ 0.5 గ్రాముల ఒక లీటరు నీటికి కలుపుకొని పిచికారి చేయాలని సూచించారు. మొక్కజొన్నలో కత్తెర పురుగు తీవ్రతను గమనించడానికి ఎకరాకు 4 లింగాకర్షక బుట్టలను అమర్చాలని సూచించారు. ఆదేవిధంగా కత్తెర పురుగు నివారణకు 0.4 గ్రాముల ఎమామెక్టిన్ బెంజోయేట్ లేదా 0.3 మి.లీ. స్పైనోసాడ్ ఒక లీటర్ నీటికి కలుపుకొని పిచికారి చేయాలన్నారు. తీవ్రత ఎక్కువ ఉంటే 3 కేజీల కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు సుడులలో వేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామీణ వ్యవసాయ అధికారులు నరేంద్ర, లక్ష్మి నారాయణ పాల్గొన్నారు.



ఆదరణ కేంద్రంలో జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం ముంగమూరు భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రంలో కావలి వాస్తవ్యులు కుందుర్తి సాయి ప్రవీణ్, స్వాతిల కుమారుడు సాయి భవ్యాన్స్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదరణ కేంద్రంలో పిల్లలకు భోజనం, పండ్లు, బిస్కెట్లు, దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా సాయిప్రవీణ్ మాట్లాడుతూ ఆదరణ కేంద్రం నిర్వాహకులు డాక్టర్ కట్టిపల్లి సింహాద్రి, భవాని సేవలను అభినందిస్తున్నానని, ఆదరణ కేంద్రంలో అనాథలతో జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతృప్తి ఆనందం ఉందని, ఆదరణ కేంద్రంలోని అనాథల కోసం తనవంతు సహాయ సహకారం అందిస్తానని తెలిపారు. ఆదరణ కేంద్రం డైరక్టర్ సింహాద్రి రావు, కుందుర్తి వెంకటవరప్రసాద్, విజయమ్మ, వెంకట రావు, బోగోలు పంచాయతీ వార్డు మెంబర్ వేణు, వెంకటేశ్వర్లు, మిట్టా అశోక్, కుందుర్తి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి సహకారం

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ రామస్వామి పాలెం గ్రామంలో ఉన్న శ్రీ విశ్వేశ్వర రామలింగేశ్వర ఆలయం అభివృద్ధికి సహాయ సహకారాలను బచ్చు అమర చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బచ్చు కృష్ణ కుమార్, సంధ్య అందిస్తారని, ఆలయ వ్యవస్థాపకులు బత్తుల రవిచంద్ర పేర్కొన్నారు. శుక్రవారం ఆలయ ప్రహరీ గోడ శంకుస్థాపన కార్యక్రమాన్ని డాక్టర్ ఆనంద్ సాగర్, గ్రామ సర్పంచ్ గండూరి మంజుల చేతుల మీదుగా పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న చారిటబుల్ ట్రస్ట్ సభ్యులకు, విశ్వనాథరావుపేట సర్పంచ్ దంపతులు గండూరి శ్రీనివాసులు, మంజుల కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బత్తుల రవిచంద్ర, మల్లికార్జున్ దంపతులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



జెవివి ఆధ్వర్యంలో పాటల పోటీలు



పాటలు పాడుతున్న విద్యార్థినులు

ప్రజాశక్తి-కావలి : పట్టణ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో 5వ రోజు శుక్రవారం రెడ్‌క్రాస్ భవనంలో అధ్యక్షులు తోట.వెంకటేశ్వర్లు అధ్యక్షతన సందేశాత్మక పాటల పోటీలు నిర్వహించారు. సీనియర్ విభాగం నుండి 18 స్కూల్స్ జూనియర్ విభాగం నుండి 21 స్కూల్స్ హాజరయ్యాయి. మొత్తం విద్యార్థులు 130మంది పాల్గొన్నారు. అధ్యక్షులు తోట.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సామాన్య ప్రజలకు సైన్స్ ఫలాలు అందించాలని, ప్రజలు, విద్యార్థులు మూఢనమ్మకాలు పాటించకుండా నిజం వైపు నడవాలని ఆకాంక్షించారు. విద్యార్థుల్లో సైంటిఫిక్ టెంపర్, శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవ డానికి కావలి పట్టణ జె.వి.వి. జాతీయ సైన్స్ దినోత్సవ వారోత్సవాలు ఉపయోగపడతాయని తెలియజేశారు. సీనియర్ విభాగం పాటల పోటీలకు ఎస్.స్వర్ణలత, ఎస్.రామ చంద్ర రావు, పి.అరుణశ్రీ, జూనియర్ విభాగం పాటల పోటీలకు ఎస్.ఉమాశర్మ, జయశ్రీ, బి.సాయిలక్ష్మి న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. శనివారం మధ్యాహ్నం 2 గంటలకు రెడ్‌క్రాస్ భవనంలో క్విజ్ పోటీలు జూనియర్, సీనియర్ విభాగాల్లో నిర్వహిస్తారని తెలియజేశారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులను కచ్చితంగా హాజరయ్యేటట్లు చూడాలని కోరారు. జెవివి అధ్యక్షులు తోట.వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి గాదిరెడ్డి.హరినాథ్, కోశాధికారి టి.సుబ్బరామ శర్మ, సీనియర్ జె.వి.వి నాయకులు కె.రామ్మూర్తి, రిటైర్డ్ డైట్ లెక్చరర్, ఉపాధ్యక్షులు కే.హరినారపరెడ్డి, జిల్లా నాయకులు పాపిశెట్టి.జానకిరామ్, సంయుక్త కార్యదర్శి శ్రీకర్ల. వెంకయ్య, కార్యవర్గ సభ్యులు ఎం.వి.ఎన్.ప్రసాద్ రావు, ఎస్.రమణయ్య, కె.జాన్, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నకిలీ పత్రాలు పెట్టి

రూ.36లక్షలు 'సూరా' స్వాహా

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

బుచ్చిరెడ్డిపాలెం పంచేడు గ్రామానికి చెందిన సురా శ్రీనివాసులురెడ్డి ఇటీవల కొడుకు చదువు కోసమని నెల్లూరు ఎన్టీఆర్ నగర్‌కు చెందిన దారా రమణయ్య వద్ద నకిలీ పత్రాలు పెట్టి 36 లక్షలు తీసుకున్నాడని రమణయ్య రాయల్ బారు వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రమణయ్య కుమారుడు మాట్లాడుతూ మాజీ ఓవర్ బ్యాంక్ చైర్మన్ సూరా శ్రీనివాసులు రెడ్డి మా తండ్రిగారైన రమణయ్య దగ్గర నకిలీ పత్రాలు పెట్టి 36 లక్షలు తీసుకొని వాటిని తిరిగి ఇవ్వమని అడిగితే అనుచరులతో భయపెడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. మా తండ్రి వృద్ధుడైన కళ్లు కూడా సరిగా కనపడవు అందుకని నకిలీ పత్రాలు పెట్టి కొడుకు చదువు కోసం మా తండ్రి దగ్గర రూ.36 లక్షలు తీసుకున్నాడని తెలిపారు. అడుగుతుంటే అనుచరులతో భయపెడుతూ చంపేస్తానని బెదిరిస్తున్నారన్నారు. మా ప్రాణాలను కాపాడండి అని కోరారు.



నిరసన చేపడుతున్న బాధితులు

ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-సంగం : మండల కేంద్రంలోని చెక్‌పోస్ట్ సెంటర్ ఎస్‌సి కాలనీలోని మాతా పరమేశ్వరీ ఆలయం వద్ద శ్రీ రమాదేవి సమేత సత్యనారాయణ స్వామి వ్రత పూజలు వైభవంగా నిర్వహించారు. మాఘమాసం సందర్భంగా అర్చకులు స్వామి అమ్మవారిని పరిమళ పుష్పాలతో అలంకరించి పూజలు నిర్వహించారు. కాలనీలోని వారు పాల్గొని భక్తి శ్రద్ధలతో సత్య నారాయణ పూజలు చేశారు. అనంతరం అమ్మ వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



రికార్డులు పరిశీలిస్తున్న అధికారులు

దుకాణాల్లో అధికారుల దాడులు

ప్రజాశక్తి-మర్రిపాడు : మండల కేంద్రంలో కిరాణా, పండ్లు, దుకాణాలు, కూరగాయలు, చికెన్ సెంటర్లలో తూనికలు కొలతలు జిల్లా అసిస్టెంట్ కంట్రోలర్ ఈశ్వర రావు సిబ్బందితో కలసి శుక్రవారం మూకుమ్మడి దాడులు నిర్వహించారు. మూడు బృందాలుగా విడిపోయి చేపట్టిన దాడుల్లో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ మోసానికి పాల్పడుతున్న 11మంది వ్యాపారులపై కేసులు నమోదు చేశారు. బియ్యం బస్తాల్లో కేజీ నుండి రెండు కేజీలు, చికెన్, బేకరీలు, కూరగాయలు దుకాణాల్లో 100నుండి 200గ్రాముల వరకు జరుగుతున్న మోసాలను గుర్తించి అపరాధ రుసుం విధించారు. ప్రతి వ్యాపారి నిబంధనలు పాటించాలని, కాటాలకు నిర్ణీత కాలపరిమితి ముగిసిన వెంటనే అనుమతి తీసుకొని తూకం రాళ్లకు ముద్రలు వేయించుకోవాలన్నారు. ఈ దాడుల్లో పొదిలి, మార్కాపురం ఇన్‌స్పెక్టర్లు మోషిన్, రియాజ్, సిబ్బంది పాల్గొన్నారు.



తూకం యంత్రాలు స్వాధీనం

ప్రజాశక్తి-ఉదయగిరి : నాన్ ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలను లీగల్ మెట్రాలజీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం స్థానిక పట్టణంలో నెల్లూరు, ప్రకాశం, బాపట్ల జిల్లాల లీగల్ మెట్రాలజీ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. అనంతరం దుకాణాల్లో అనుమతులు లేని ఎలక్ట్రానిక్, నాన్ ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ కంట్రోలర్ కె.ఐజాక్ కావలి ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ కరిముల్లా మాట్లాడుతూ ఏటా ప్రభుత్వ నిబంధనల ప్రకారం తూనికల యంత్రాలకు ముద్రలు వేయించుకోవాలన్నారా.. లేదా.. అని తనిఖీలు చేపడుతున్నామన్నారు. ఉదయగిరిలో 13 షాపులను తిరిగి తుకాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. 8మంది దుకాణ యాజమానులతో అపరాధ రుసుము కట్టించామన్నారు. ఎవరైనా ఇలాగే అనుమతి లేని తుకాలను వాడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఉదయగిరిని పర్యాటక కేంద్రంగా చేస్తా..

ప్రజాశక్తి-కలిగిరి

ఉదయగిరి నియోజకవర్గాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తానని మాజీ ఎంఎల్ఎ బొల్లినేని వెంకటరామారావు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన కలిగిరిలో రెండోరోజు ప్రజాదీవెన కార్యక్రమం కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క అవకాశం ఇస్తే జగన్ రాష్ట్రాన్ని నాశనం చేశాడని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైసిపిని సాగనంపేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని ఇంటింటికి వెళ్తున్న తనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. తెలుగుదేశం పార్టీని గెలిపించేందుకు చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసేందుకు ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఇంటింటికి తిరుగుతుంటే ప్రజలు సమస్యలను ఏకరవు పెట్టారన్నారు. సిమెంట్ రోడ్లు డ్రెయినేజీల సమస్యలను వివరించారు. గతంలో మీరు వేసిన సిమెంట్ రోడ్లు తప్ప మాకు ఎవరు అభివృద్ధి చేయలేదని బొల్లినేనికి వివరించారు. వైసిపికి ఓట్లేసి పొరపాటు చేశామన్నారు. సాగునీరు తాగునీటితో పాటు ఉపాధి కల్పనపై ప్రధాన దృష్టి పెడతానన్నారు. గతంలో కంటే భిన్నంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు. ఉదయగిరిని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తానన్నారు. వలసల నివారణకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామన్నారు. రాబోవు ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి మరోసారి తనను ఎంఎల్ఎగా గెలిపించాలన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బిజ్జం వెంకట కృష్ణారెడ్డి, ఊస మాల్యాద్రి, కాకు మహేష్, మెట్టుకూరి రామిరెడ్డి, పార్లమెంటు కార్యనిర్వాహక కార్యదర్శి పి వి సుబ్బారావు, తెలుగు యువత అధ్యక్షుడు నిసంకర సురేష్, పట్టణ అధ్యక్షులు అంకి రెడ్డి, మాజీ ఎంపిటిసి కొండపల్లి వెంకట్రావు, బండారు మల్లికార్జున, కొండలరావు, స్వర్ణ కొండయ్య, జనసేననాయకులు నీలి ఓబయ్య పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న మాజీ ఎంఎల్ఎ బొల్లినేని

రిలే దీక్షను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

విజయవాడలో 18, 19, 20 తేదీల్లో జరిగే రిలే దీక్షను విజయవంతం చేయాలని విఆర్ఎల సంఘ అధ్యక్షులు ఆర్.దుర్గయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక డిప్యూటీ తహశీల్దార్ కృష్ణకు వినతి పత్రం అందజేసి ఆయన మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే విఆర్ఎల జీతాన్ని రూ.15వేలకు పెంచుతామని, 2018 నుండి కోత విధించిన డిపి బకాయిలను చెల్లిస్తామని ప్రతిపక్ష నాయకుడు వాగ్దానం చేశారన్నారు. అధికారంలోకి వచ్చి ఐదేళ్లు గడుస్తున్న నేటికీ ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు. నామినీలను విఆర్ఎలుగా గుర్తించాలని అర్హులైన వారికి వాచ్‌మెన్, అటెండర్, రికార్డ్ అసిస్టెంట్, డ్రైవర్ ఖాళీ పోస్టుల్లో ప్రమోషన్స్ ఇవ్వాలని, రీ సర్వే కోసం సుదూర ప్రాంతాలకు వెళుతున్న వీరికి టిఎడిపిలు చెల్లించాలని, దీర్ఘకాలికంగా ఈ సమస్యల పరిష్కారం కోసం మంత్రులు అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేశామన్నారు. ఎవరూ పట్టించుకోని నేపథ్యంలో గత్యంతరం లేని పరిస్థితుల్లో న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం సమ్మె బాట పట్టాల్సి వస్తుందన్నారు. ఫిబ్రవరి 20 తేదీ తర్వాత ఏ రోజు నుండి అయిన నిరవధిక సమ్మెలో సంఘాలు, జెండాలతో సంబంధం లేకుండా అందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఎపి గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘంగా అన్ని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలకు పిలుపు నిచ్చారు. భూముల వివరాలు, సర్వేనెంబర్లు, రీసర్వేలు తదితర పనులతో పాటు మంత్రులు, అధికారులు పర్యటనలకు వచ్చినప్పుడు వారి బాగోగులు చూసుకునే బాధ్యత విఆర్ఎలపైనే ప్రభుత్వాలు మోపుతుంటాయని కానీ వారి కష్టాలు తీర్చే ఆలోచన మాత్రం పాలకులు లేకపోవడం బాధాకరమని వాపోయారు. కార్యక్రమంలో ఫర్దిన్, పురుషోత్తం, శ్రీనివాసులు, శ్రీను, తదితరులున్నారు.



డిటికి వినతిపత్రం అందజేస్తున్న విఆర్ఎ సంఘం నాయకులు

రైతు కుటుంబానికి ఆర్థికసాయం

ప్రజాశక్తి-కొండాపురం

మండలంలోని గొట్టి గుండాల గ్రామంలో ఇటీవల కాలంలో అప్పుల బాధ తాలలేక ఆత్మహత్య చేసుకున్న రైతు పులివర్తి శ్రీనివాసులు కుటుంబానికి ఉదయగిరి మాజీ ఎంఎల్ఎ బొల్లినేని వెంకట రామారావు శుక్రవారం వారింటికి వెళ్లి మృతుడు భార్య పిల్లలను పరామర్శించి ఆయన ఆయనతోపాటు ఆ పార్టీ నాయకులు ముందుకు వచ్చి కుటుంబానికి రూ.లక్ష 35వేలు ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమన్నారు. పార్టీకి సంబంధించిన నాయకులు అందరూ వారికి అండగా ఉంటామని తెలిపారు. అంతేకాకుండా వారి పిల్లల చదువుకు సంబంధించి ఎన్‌టిఆర్ ట్రస్ట్‌తో మాట్లాడటం జరిగిందని ట్రస్టు ద్వారా పిల్లలను చదివించేందుకు చూస్తామన్నారు. నియోజకవర్గంలో రైతుల పరిస్థితి ఎంతో దయనీయంగా ఉందని ఇలాంటివి జరగకుండా ఉంటే బాగుంటుందన్నారు. రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం వైసిపి నాయకులు పట్టదని ప్రభుత్వం ఇప్పటివరకు వీరికి ఎటువంటి సాయం చేయకపోవడం బాధాకరమన్నారు. పెద్ద మనిషితో ముందుకు వచ్చి బాధ్యత కుటుంబానికి ఆర్థికసాయం చేసేందుకు తనతో భాగస్వాములైన టిడిపి నాయకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మామిళపల్లి ఓంకారం, చెరుకూరి వెంకటాద్రి, కృష్ణయ్య, గద్దె రామకృష్ణ, రమేష్, అల్లిక మధు, చంద్రబాబు, చాగంటి కృష్ణ, చెంచు నాయుడు, నర్రా నారాయణ, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



పోర్టులో ఏ కార్యకలాపాలూ ఆగవు..

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

కృష్ణపట్నం పోర్టులో ఏ కార్యక్రమాలు ఆగవని, గతంలాగే అన్ని సాగుతాయని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం మంత్రి కృష్ణపట్నం పోర్టు సందర్శించారు. అక్కడ పనులను పర్యవేక్షించారు. పోర్టు మూత పడుతుందని, కంటైనర్లు రావని అసత్య ప్రచారం చేస్తున్నారని, అందులో ఎలాంటి వాస్తవాలు లేవన్నారు. 4 వేల కంటైనర్‌లతో వెసెల్ పోర్టుకు చేరుకుంది.దీనిని మంత్రి పరిశీలించారు. అధికారులతో పోర్టు విషయాలను తెలుసుకున్నారు. కంటైనర్ టెర్మినల్, కంటైనర్లు, వెసెల్‌ను పరిశీలించారు. ప్రభుత్వంపై కొందరు ప్రచారం చేస్తున్నారని, పోర్టు కంటైనర్ టెర్మినల్ ఎక్కడకు వెళ్లదని చెప్పారు. సిఒఒ రాజన్‌బాబు, వేణు, ముత్యంజయరామ్ ఉన్నారు.

వైసిపిది మాటల ప్రభుత్వం : గిరిధర్‌రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ : వైసిపిది మాటల ప్రభుత్వమని, ఎన్నికల ముందు రైతులకు అన్ని విధాల ఆదుకోవడంతోపాటు విద్యుత్ 7 గంటలు కాకుండా నిరంతరాయంగా తొమ్మిది గంటలు అందిస్తామని చెప్పి అధికారంలోకి రాగానే ఇష్టం వచ్చినట్లు కరెంటు సరఫరా చేస్తుండడంతో పంటలు ఎండి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు విద్యుత్ శాఖ ఎస్.ఇ. కార్యాలయంలో సూపరింటెండింగ్ ఇంజినీర్‌ని కలిసి, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్‌లకు పగటిపూట 3 ఫేస్ 9 గంటలు విద్యుత్ సరఫరా అందించాలని శుక్రవారం ఆయన వినతి పత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీలలో భాగంగా 9 గంటల కరెంటు ఇస్తామని చెప్పి ప్రస్తుతం కేవలం 7 గంటలు మాత్రమే కరెంటు ఇస్తున్నారన్నారు. అదికూడా ఇష్టానుసారంగా సరఫరా చేస్తున్నారన్నారు . నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో 13వేల ఎకరాల నుంచి 15 వేల ఎకరాలలో వరి పంట సాగు చేశారన్నారు. వరి పొట్ట దశలో ఉందని అది కాపాడుకోవాలంటే 9 గంటలపాటు నిరంతరాయ విద్యుత్ ను అందించాలన్నారు. వరి పంట కాకుండా ఇతర పంటలు కూడా ఉన్నాయని అరకొరగా వస్తున్న కరెంటు సరఫరాతో నీరందక ఎండిపోయే పరిస్థితి వచ్చిందన్నారు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతారన్నారు. ఈ సమస్యను నాలుగు రోజుల లోగా పరిష్కరించి 9 గంటలపాటు నిరంతరాయంగా విద్యుత్‌ను సరఫరా చేయాలని, లేనిపక్షంలో కలిసివచ్చే అన్ని రాజకీయ పార్టీలను, రైతు సంఘ నాయకులను కలుపుకొని పెద్దఎత్తున విద్యుత్ శాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో పముజుల ప్రదీప్, శ్రీనివాసులు రెడ్డి, మలినేని వెంకయ్య నాయుడు, సారంగం గున్నయ్య, జలదంకి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి



మొండి గోడలతో ఆగిన జగనన్న ఇళ్లు

జగనన్న కాలనీల నిర్మాణం ఆగినట్టేనా..!

ప్రజాశక్తి-వరికుంటపాడు : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఇళ్ళ నిర్మాణం పనులు ఎక్కడివి అక్కడ ఆగిపోయిన పరిస్థితి చూస్తుంటే జగనన్న కాలనీల నిర్మాణం ఆగినట్టేనా అని లబ్ధిదారులు వాపోతున్నారు. వరికుంటపాడులో ప్రభుత్వం చేపడుతున్న ఇళ్ళ నిర్మాణం పనులు చాలా చోట్ల పునాదులు కూడా దాటలేదు. చేపట్టిన నిర్మాణాల్లోనూ నాణ్యత ప్రమాణాలు ఏ రకంగా పాటిస్తున్నారన్నదే సందేహాస్పదంగానే ఉంది. లే అవుట్లు ఎక్కువ కొండల దగ్గర ఊరికి మూడు, నాలుగు కిలోమీటర్ల దూరాన ఇవ్వడాన్ని ప్రజలు సందేహిస్తున్నారు. ఇళ్ల నిర్మాణాలు ఉన్న చోట ముళ్ల కంప చెట్లు జీవిస్తున్నాయి. ఆ లేఅవుట్‌లు ఎక్కడ ఉన్నాయో తెలియని పరిస్థితి చోటుచేసుకుంది. వైసిపి ప్రభుత్వం ఏర్పడి నాలుగున్నరయేళ్లు గడుస్తున్న తమకు ఇళ్లు నిర్మించి ఇవ్వలేదని లబ్ధిదారులు వాపోతున్నారు.



బ్యాంక్ పథకాలపై అవగాహన

ప్రజాశక్తి-అనంతసాగరం

ఆర్థిక అక్షరాస్యతతోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని కెనరాబ్యాంక్ మేనేజర్ డానియల్ అన్నారు. శుక్రవారం ఆయన ఆర్థిక అక్షరాస్యత కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ బ్యాంకులు అమలు చేసే పథకాలపై అవగాహన కల్పించేందుకు ఈ కేంద్రాలు దోహదపడుతాయన్నారు. అలాగే ప్రధానమంత్రి జీవనజ్యోతి, సురక్ష బీమా, సుకన్య సమృద్ధి తదితర పథకాలను ప్రచారం చేయాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా కో-ఆర్డినేటర్ ఆర్.సతీష్, డిఆర్‌డిఎ సిబ్బంది, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.



సిఎంను కలిసిన ఎంఎల్‌సి పర్వతరెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు : తాడేపల్లిలోని సిఎం క్యాంప్ కార్యాల యంలో శుక్రవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కలిశారు. ఎపిజిఇఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కాకర్ల వెంకట్రామి రెడ్డితో కలిసి పలు ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలను సిఎం దృష్టికి తీసుకు వెళ్లారు. సిఎం అన్నింటికీ సానుకూలంగా స్పందించారు. అలానే చంద్రశేఖర్ రెడ్డికి సిఎం కొన్ని సూచనలు కూడా చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చెప్పినట్లు ముందుకు వెళ్తామని చంద్రశేఖర్‌రెడ్డి తెలియజేశారు.

అందరి ఆరోగ్య భద్రతే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్

నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వివిధ తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న బాధితులకు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు ఇన్‌ఛార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరు కాబడిన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. శుక్రవారం ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి కార్యాలయంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వివిధ రకాల వ్యాధులతో బాధపడి ఆస్పత్రుల్లో సొంత ఖర్చులతో చూపించుకున్న 57 మంది బాధితులకు ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి సిఎం సహాయనిధి ద్వారా రూ.57.59 లక్షల విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ అందరికీ ఆరోగ్య భద్రతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అందుకు తగ్గట్టుగానే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైద్య రంగానికి అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్నారని చెప్పారు. ప్రస్తుతం 57 మందికి 57.59 లక్షల విలువైన చెక్కులను అందజేస్తున్నామని, మరికొన్నింటిని కూడా బాధితులకు త్వరలోనే అందిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చెక్కులు పొందిన పలువురు బాధితులకు నగర మేయర్ పొట్లూరి స్రవంతి జయవర్ధన్, విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, నగర పార్టీ అధ్యక్షుడు సన్నపరెడ్డి పెంచలరెడ్డి, ఏఎంసి చైర్మన్ కోటేశ్వరరెడ్డి తదితరులతో పాటు పలువురు కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



చెక్కులను చూపుతున్న లబ్ధిదారులు



మాట్లాడుతున్న ఎంపిడిఒ తాజ్ మాస్రూర్

సచివాలయ సిబ్బందితో సమావేశం

ప్రజాశక్తి-అనంతసాగరం

స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో అగ్రికల్చర్ పశువైద్య సిబ్బందితో ఎంపిడిఒ తాజ్‌మాస్రూర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయం ఉద్యోగులు 10.30 సమయంలో హాజరు వెయ్యాలని సూచించారు. కొందరు విధులకు హాజరు కాకుండా ఫీల్డ్ వర్క్ అని వెళ్లిపోతున్నారని అలా కాకుండా సచివాలయం వచ్చి హాజరు వేసి ఫీల్డ్‌కి వెళ్లాలని సూచించారు. ఫీల్డ్‌కి వెళ్లిన సమయంలో ఫొటోలు తీసి గ్రూపులో అప్‌లోడ్ చేయాలన్నారు. అలాగే ప్రభుత్వం అందజేస్తున్న పథకాలు రైతుభరోసా పిఎం కిసాన్ రైతులకు వచ్చే విధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.